
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 2 । జూలై । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 29.656 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలో 91.504 మీటర్ల నీటిమట్టం నమోదైంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు) -	రూ.60,130
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా) -	రూ.5,400
3 శాతం జీఎస్టీతో.. -	రూ.5,562
నవర (8 గ్రా) -	రూ.44,496

వాతావరణం

గరిష్టం/కనిష్టం
38.6 /29.5

శనివారం గాలిలో తేమ 42 శాతం ఉంది. ఆదివారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

81.43 శాతం మందికి పింఛన్ల పంపిణీ



నెల్లూరు 28వ డివిజన్‌లో దివ్యాంగురాలు లక్ష్మమ్మకు పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ సెక్రటరీ మోజెస్

నెల్లూరు(పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రారంభమైంది. మొదటి రోజు 81.43 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ కానుక నగదు అందజేశారు. మొత్తం 3,04,666 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేయాల్సిఉండగా 2,48,115 మందికి పింఛన్ నగదు పంపిణీ చేశారు. వలంటీర్లు తెల్లవారుజాము నుంచి పింఛన్ పంపిణీని ప్రారంభించారు. ఈ నెల 5వ తేదీ వరకు పింఛన్ నగదు అందజేయనున్నారు.

గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్

నెల్లూరు(వేదాయపాళెం): కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2023–24 విద్యా సంవత్సరానికి ఉన్నత చదువులు అభ్యసించే గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలను మంజూరు చేసేందుకు నేషనల్ స్కాలర్‌షిప్ పథకం ప్రవేశపెట్టిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి మందా రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కాలర్‌షిప్ కోసం https://fellowship.tribal.gov.in, www. scholarship.gov.inలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి, కలెక్టర్
- ప్రజలకు ధ్రువీకరణ పత్రాల అందజేత



పొదలకూరు: బిరదవోలు సచివాలయంలో అర్జీదారుడికి జనన ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్

వెంకటాచలం: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం ఇస్కపాళెంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌లతో కలిసి మంత్రి కాకాణి శనివారం ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఆదాయ, కుల, జనన తదితర ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వలంటీర్లు ముందుగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఏమైనా సర్టిఫికెట్లు అవసరమా.. సాంకేతిక సమస్యలు ఉన్నాయా అని గుర్తించి సచివాలయంలో తెలియజేసి వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జన్మభూమి కమిటీల జోక్యం ఉండేదని, వారి పెత్తనంతో అర్హులకు న్యాయం జరిగేదికాదని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సిఫార్సులకు తావులేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరిగేవారని, ప్రస్తుతం అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వచ్చి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్య సాధనకు నాలుగేళ్ల క్రితం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, అందులో మొదటిది ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించేలా వలంటీర్ల వ్యవస్థను రూపొందించారని, రెండోది పరిపాలన వికేంద్రీకరణ దిశగా ప్రతి 2 వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థాయికే పాలన తీసుకొచ్చారని తెలిపారు. సాంకేతిక కారణాలు, ఇతర సర్టిఫికెట్లు లేవని ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, సర్పంచ్ అడపాల ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, చిట్టమూరు శివకుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, పెళ్లూరు సుధాకర్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, కొణిదెన మోహన్‌నాయుడు, విజయభాస్కర్‌నాయుడు, ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సేవలు

పొదలకూరు: అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని అనుసంధానం చేస్తూ 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బిరదవోలు సచివాలయంలో శనివారం కలెక్టర్ ఎం.హరినారాయణన్, జేసీ కూర్మనాథ్‌లతో కలిసి మంత్రి కాకాణి 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధ్రువీకరణ పత్రాలు అవసరమైన వారికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులపాటు జరుగుతుందని, ఇందులో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలోని 93 సచివాలయాల్లో తొలి రోజు 50 వేలకు పైగా సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు 'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ వసుమతి, ఎంపీడీఓ నగేష్‌కుమారి, హౌసింగ్ ఏఈ శివమోహన్, బిరదవోలు ఎంపీటీసీ సభ్యుడు రావుల దశరథరామయ్యగౌడ్, సర్పంచ్ వెంకటరమణమ్మ, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి బచ్చల సురేష్ కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



వెంకటాచలం: ఇస్కపాళెంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

పీఎం 15 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేయాలి



- డీఆర్వో వెంకటనారాయణమ్మ

నెల్లూరు(దర్గామిట్ట): ప్రధానమంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని డీఆర్వో వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నూతన 15 సూత్రాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధుల్లో 15 శాతం నిధులు అల్పసంఖ్యాక వర్గాల వారు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి లబ్ధిదారులకు సక్రమంగా ఆర్థికసాయం అందేలా చూడాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి డాక్టర్ ఎ.నిర్మలాదేవి, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీఓ ఉషారాణి, పశుసంవర్ధకశాఖ జేడీ మహేశ్వరుడు, ఐసీడీఎస్ పీడీ సౌజన్య, జెడ్పీ ఏఓ కొండయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాధనతోనే విజయం సాధ్యం





గ్రూప్–2 పరీక్షలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హిస్టరీ ఫ్యాకల్టీ డాక్టర్ అబ్దుల్ కరీమ్, సదస్సుకు హాజరైన అభ్యర్థులు

- గ్రూపు–2 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్
- ఉత్తమ శిక్షణ సంస్థలను ఎంపిక చేసుకోవాలని సూచించిన వక్తలు
- 'సాక్షి' మీడియా గ్రూపు, ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నెల్లూరు(టౌన్): ప్రస్తుత పోటీ ప్రపంచంలో అభ్యసన, చక్కటి ప్రణాళిక, సాధనతోనే విజయం సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు, సృజనాత్మకతను అందిపుచ్చుకుని ఆ దిశగా శిక్షణ పొందాలని సూచించారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి(డీఎస్ఆర్) కల్యాణ మండపంలో 'సాక్షి' మీడియా గ్రూపు, హైదరాబాదు ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సంయుక్తంగా గ్రూపు–2 పోటీ పరీక్షలకు సంబంధించి ఉచిత అవగాహన సదస్సు నిర్వహించాయి. ఇప్పటికే లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో ఏపీపీఎస్సీ ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగాల సాధనకు ఏ విధంగా కృషి చేయాలన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నిష్ణాతులైన అధ్యాపకులు డా.అబ్దుల్‌కరీం (హిస్టరీ), బి.కృష్ణారెడ్డి (పాలిటీ), ఎండీ పాషా (ఎకానమి), సి.హరికృష్ణ (సైన్స్ అండ్ టెక్నాలజీ) తదితరులు హాజరై అభ్యర్థులకు పలు విషయాలను తెలియజేశారు. 'సాక్షి' బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రూపు–2 పోటీ పరీక్షలకు సంబంధించి నిర్వహిస్తున్న అవగాహన సదస్సును అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సు ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న కలను నెరవేర్చుకోవాలని తెలిపారు. తొలుత ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ చైర్మన్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల కోసం హైదరాబాదులోని అశోక్‌నగర్‌లో ఈ నెల 13వ తేదీన ఆఫ్‌లైన్లో తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఏపీ ప్రభుత్వం గ్రూపు–2 ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో శిక్షణ తీసుకునే అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు అడ్మిషన్ల కోసం 8985094499 మొబైల్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. హాజరైన అభ్యర్థులకు అవగాహన సదస్సు అనంతరం గ్రూపు–2 పోటీ పరీక్షలకు సంబంధించి టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో వరుసగా ప్రథమస్థానం సాధించిన వి.మోహన్‌కు రూ.4 వేలు, ద్వితీయ స్థానం సాధించిన బి.ఎన్.రాజుకు రూ.3 వేలు, తృతీయస్థానం సాధించిన జి.ప్రసాద్‌కు రూ.3 వేలు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈవెంట్ మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



టెస్ట్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న ఆర్‌సీ ఎగ్జామ్ సంస్థ ఫ్యాకల్టీ

ప్రిపరేషన్ ఉన్నతంగా ఉండాలి



ప్రిపరేషన్ స్థాయి ఉన్నతంగా ఉన్నప్పుడే విజేతలుగా నిలుస్తారు. గ్రూపు–2 పరీక్షల్లో గత రెండేళ్లుగా క్లిష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారు. ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థలో టీచింగ్, టెస్టింగ్, ఎవాల్యుయేషన్ ద్వారా చక్కటి బోధన అందిస్తున్నాం. పోటీ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఒక్క మార్కు కూడా కీలకమే అన్న భావనలో అభ్యర్థులు సిద్ధం కావాలి. సబ్జెక్ట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి.

– డాక్టర్ అబ్దుల్‌కరీం, హిస్టరీ ఫ్యాకల్టీ

సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకోవాలి



పోటీ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకుంటే పరీక్షలో డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ ప్రశ్నలు అడిగినప్పుడు కరెక్ట్ సమాధానం రాయగలుగుతాం. ఎప్పుడూ కూడా శాస్త్రీయంగా, చట్టబద్ధంగా నేర్చుకున్న అంశాన్ని మర్చిపోరు. శక్తి, యుక్తిని అంచనా వేసుకుని నిరంతరం శ్రమిస్తే విజయం సొంతమవుతుంది.

– బి.కృష్ణారెడ్డి, పాలిటీ

స్పష్టతతో చదివితేనే ఆన్సర్ చేయగలరు



పోటీ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలి. సిలబస్ అత్యంత కీలకం. ప్రతి పదం కచ్చితంగా చదవాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న విషయాలను చదవాలి. పోటీ పరీక్షల్లో ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళితేనే విజయం సాధిస్తాం.

– హరికృష్ణ, సైన్స్ అండ్ టెక్నాలజీ

కష్టాన్ని ఇష్టంగా మార్చుకోవాలి



కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని చదివితే లక్ష్యాన్ని సులువుగా అధిగమిస్తాం. పోటీ ప్రపంచంలో రాణించాలంటే బాగా కష్టపడి చదవాలి. ప్రధానంగా కరెంట్ అఫైర్స్‌పై ఫోకస్ పెట్టాలి. దినపత్రికలను క్రమం తప్పకుండా చదవాలి. దేశం, రాష్ట్రంలో జరుగుతున్న అంశాలను ఒక పుస్తకంలో రాసుకోవాలి. ఉద్యోగం సాధించాలనే ఆశయం నెరవేరాలంటే నిరంతరం సాధన చేయాలి.

– ఎండీ పాషా, ఎకానమీ

మార్గనిర్దేశం చేశారు



గ్రూపు–2 పరీక్షలు రాయాలంటే అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫ్యాకల్టీ చక్కగా మార్గ నిర్దేశం చేశారు. పోటీ పరీక్షలకు తొలిసారి హాజరయ్యే అభ్యర్థులు తక్కువ సమయంలో ఏ విధంగా విజయం సాధించాలన్న దానిపై వివరించారు. అవగాహన సదస్సుకు రావడం వల్ల పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావచ్చో తెలిసింది.

– విజయమ్మ, గృహిణి

'సాక్షి'కి ధన్యవాదాలు



గ్రూపు–2 పరీక్షలకు సంబంధించి 'సాక్షి' మీడియా గ్రూపు ఆధ్వర్యంలో అభ్యర్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషకరం. 'సాక్షి' యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. పోటీ పరీక్షలంటే ఇప్పటి వరకు ఒక భయం ఉండేది. అవగాహన సదస్సుకు హాజరుకావడం వల్ల ఆ ఫీలింగ్ పోయింది.

– హిమబిందు

ఆత్మవిశ్వాసం పెరిగింది



నేడు డిగ్రీ పూర్తి చేశాను. ఉద్యోగాల కోసం ప్రిపేరవుతున్నాను. 'సాక్షి' మీడియా గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూపు–2 అవగాహన సదస్సుకు హాజరుకావడం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగింది. ప్రణాళికాబద్ధమైన సాధన విజయాన్ని అందిస్తుందని ఉదాహరణలతో వివరించారు.

– పి.వి.వివేకానంద

యువగళం వెలవెల

- సర్వేపల్లిలో లోకేశ్ పాదయాత్ర ఫ్లాప్
- పాదయాత్రలో అరువు జనాలు
- నెల్లూరురూరల్ నియోజకవర్గం నుంచి జనం తరలింపు



ముత్తుకూరులో ఇరుకు రోడ్డులో ఏర్పాటు చేసిన సభ

సర్వేపల్లిలో జరుగుతున్న లోకేశ్ యువగళం పాదయాత్రకు జన స్పందన కరువైంది. గూడూరు నియోజకవర్గం నుంచి శుక్రవారం రాత్రి సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలోకి ఈ పాదయాత్ర ప్రవేశించింది. ఆ సమయంలో స్వాగత ఏర్పాట్లు ఘనంగా ఉంటాయని ఊహించిన చినబాబుకు జనం లేని షో చూసి మాజీ మంత్రి సోమిరెడ్డిపై మండిపడినట్లు తెలుస్తోంది. యువగళం విజయవంతం చేసేందుకు సోమిరెడ్డి శతవిధాలా ప్రయత్నాలు చేసినా అవి బెడిసికొట్టాయి. స్వాగత ఏర్పాట్ల సమయంలో కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, వర్కర్లను పంపించాలని యాజమాన్యాన్ని బతిమాలుకున్నా వారు ససేమిరా అనడంతో జనం లేక యువగళం యాత్ర ఫ్లాప్ షోగా మారిందని తెలుస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని శనివారం ముత్తుకూరు మండలంలో జరిగిన టీడీపీ నేత లోకేశ్ యువగళం పాదయాత్రను చూస్తే తెలుస్తోంది. పాదయాత్రకు జనం నుంచి స్పందన కరువైందని తెలుస్తోంది. కాగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వరుస ఓటములతో కార్యకర్తల్లో నిస్తేజం నెలకొంది. వచ్చే ఎన్నికల్లో కూడా విజయం వరిస్తుందన్న ధీమా కూడా లేదు. దీనికితోడు వరుసగా మూడుసార్లు ఓటమి చెందితే టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదని ఇదివరకే లోకేశ్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమిరెడ్డికి టికెట్ రాదని ప్రచారం జోరుగా సాగుతోంది. అలాగే సోమిరెడ్డి తనయుడిని టీడీపీ క్యాడర్ స్వాగతించేందుకు ఆసక్తి చూపడం లేదు. మరో వైపు సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం కొనసాగుతోంది. రాష్ట్ర మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. దీంతో మరోసారి కూడా వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఉంటుందని సర్వేలు కూడా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమిరెడ్డిని నమ్మితే నట్టేట మునిగిపోతామని నేతలు పార్టీకి దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది.

పరువు కోసం

యువగళం యాత్ర విజయవంతం చేసేందుకు సోమిరెడ్డి చేస్తున్న ప్రయత్నాలు నవ్వులపాలు చేస్తున్నాయి. గతంలో కూడా అరువు జనాల్ని తీసుకొచ్చి పార్టీ కండువాలు వేసి నవ్వులపాలైన ఆయన యువగళం పాదయాత్రలో అదే పరిస్థితిని రిపీట్ చేశారు. స్థానికంగాక్యాడర్ సహకరించకపోవడంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అరువు జనాలను సభకు తరలించే ప్రయత్నాలు చేశారు. ముత్తుకూరులో శనివారం జరిగిన లోకేశ్ సభకు నెల్లూరురూరల్ ప్రాంతంలోని గుడిపల్లిపాడు, అల్లీపురం తదితర గ్రామాల నుంచి జనాల్ని తరలించారు. ఒక్కొక్కరికి రూ.300 వంతున నగదు పంపిణీ చేసి తరలించే ప్రయత్నాలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

ఇరుకు రోడ్లపైనే సభలు

యువగళం ప్రారంభం నుంచి టీడీపీ నేతలు సభలు నిర్వహించేందుకు ఇరుకు రోడ్లనే ఎంచుకుంటున్నారు. 'వై' ఆకారంలో ఉన్న జంక్షన్ ప్రాంతాన్ని ఎంచుకుని సభను అక్కడే ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ముత్తుకూరులో కూడా అదే పరిస్థితి. ఇరుకు రోడ్డుపైనే సభను ఏర్పాటు చేశారు. వెయ్యి మంది జనాలు రాగా.. అధిక జనాభా వచ్చినట్లు చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరుకు రోడ్లలో నిర్వహించే సభలను డ్రోన్ కెమెరాలతో విజువల్స్ తీయించి జన స్పందన ఉన్నట్లుగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ముత్తుకూరు సభను కూడా ఇరుకు రోడ్డులో నిర్వహించగా దానికి జనాల నుంచి స్పందన కరువై వెలవెలబోయింది.

వ్యాపారుల నుంచి వసూళ్లు

యువగళం పాదయాత్ర కోసం సర్వేపల్లిలో టీడీపీ నేతలు దండకాలు ప్రారంభించినట్లు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టు, దానికి అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయి. దీంతో టీడీపీ నేతలు ఆయా వ్యాపార, పారిశ్రామికవేత్తల వద్దకు వెళ్లి యువగళం కోసం చందాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. పలువురు పారిశ్రామికవేత్తలు డబ్బులు ఇచ్చినా, కొందరు వ్యాపారులు మాత్రం తమ వ్యాపారాలు ఆశించిన విధంగా లేవని, మమ్మల్ని వదిలేయాలని వేడుకున్నా వారిపై ఒత్తిడి పెంచి దండకాలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

మాతాశిశు మరణాల నియంత్రణకు కృషి



సమీక్ష సమావేశానికి హాజరైన వైద్యారోగ్య శాఖ, ఐసీడీఎస్ అధికారులు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

- కలెక్టర్ ఎం హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో వైద్యారోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఏప్రిల్, మే నెలల్లో జరిగిన ఎనిమిది శిశు మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణకు వైద్యారోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై తల్లులు, గర్భిణులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీలకు వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, రోగుల పరిస్థితి విషమంగా ఉంటే కాలయాపన చేయకుండా వెంటనే జీజీహెచ్‌కు పంపాలని వైద్యులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బ్రిజిత, డీఐఓ సెలీనాకుమారి, ఐసీడీఎస్ పీడీ సౌజన్య, పీహెచ్‌సీల వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

భారతదేశ యాత్ర గర్వకారణం



వెంకట్ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకుని వలేటివారిపాళెం మండలం కొండసముద్రానికి చెందిన యువకుడు బోజనపల్లి వెంకట్ దేశవ్యాప్త సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టడం గర్వించదగిన విషయమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బోజనపల్లి వెంకట్ 50 రోజులుగా చేపడుతున్న దేశవ్యాప్త సైకిల్ యాత్ర కందుకూరు నియోజకవర్గంలోకి శనివారం ప్రవేశించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో వెంకట్ ప్రత్యేకంగా కలవగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండసముద్రం యువకుడు యావత్ దేశాన్ని సందర్శిస్తూ వివిధ ప్రాంతాల ప్రజానీకం సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం సంతోషకరమన్నారు. ప్రకృతి ప్రేమికుడిగా మొక్కల పెంపకంపై ప్రజలను చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ఉత్తర భారతదేశ యాత్ర పూర్తి చేసుకున్న వెంకట్ తన అనుభవాలను ఓ పుస్తక రూపంలో తీసుకురావడం శుభపరిణామమన్నారు. దక్షిణ భారతదేశ యాత్ర కూడా దిగ్విజయంగా సాగాలని, తన సంకల్పం నెరవేరాలని ఆకాంక్షించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్) : 147
లేయర్ (లైవ్) : 108
బ్రాయిలర్ చికెన్ : 250
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 280
లేయర్ చికెన్ : 184



నేర నియంత్రణలో మహిళా పోలీసుల పాత్ర కీలకం

- ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): నేర నియంత్రణలో మహిళా పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఏఎస్పీ డీ హిమవతితో కలిసి పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పోలీసు అధికారులు, మహిళా పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. మారుమూల గ్రామాల్లోని సమస్యలను సైతం తెలుసుకునేందుకు పోలీసు శాఖ, ప్రజలకు మధ్యన వారధిగా నిలవాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులపై నేరాలు జరగకుండా ముందస్తు చర్యలతో అడ్డుకట్ట వేయాలన్నారు. మహిళా రక్షణ చట్టాలు, దిశ యాప్, సైబర్ నేరాలు, ఎల్‌హెచ్ఎంఎస్, తదితరాలపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలన్నారు. మహిళా పోలీసుల సమన్వయంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, బహిరంగ మద్యసేవనానికి అడ్డుకట్ట వేయాలని పోలీసు అధికారులకు సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, సేవనం, పేకాట స్థావరాలపై దాడులు ముమ్మరం చేయాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై నిశిత నిఘా ఉంచాలన్నారు. వారికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని, తీరు మార్చుకోకుండా ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. కౌన్సెలింగ్‌కు గైర్హాజరయ్యే వారి వివరాలను సేకరించి నివేదికను అందజేయాలన్నారు. రౌడీషీటర్లపై పెండింగ్ కేసులు, పెండింగ్ ట్రయల్స్ ఉంటే త్వరితగతిన విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పగలు, రాత్రి గస్తీని ముమ్మరం చేసి ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులకు ప్రత్యేకంగా కేటాయించిన కేసుల వివరాలు, దర్యాప్తు తీరుపై ఆరాతీసి వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వలంటీర్ దుర్మరణం



రవికుమార్ మృతదేహం

వెంకటాచలం: మండలంలోని చవటపాళెం పంచాయతీ పరిధిలో జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ వలంటీర్ దుర్మరణం పాలయ్యాడు. వివరాలు.. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం దుర్గిపెరి గ్రామానికి చెందిన దొడ్డి మునిరామయ్య కుమారుడు రవికుమార్(25) గ్రామ వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. నెల్లూరులోని సంతపేటలోని భవానీ ఐటీఐలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం పరీక్షల హాల్‌టికెట్ కోసం దుర్గిపెరి నుంచి నెల్లూరుకు మోటార్‌సైకిల్‌పై బయలుదేరాడు. చవటపాళెం పంచాయతీ పరిధిలో మోటార్‌సైకిల్ అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడ్ని నెల్లూరులోని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం రవికుమార్ మృతి చెందాడు. మృతుడికి భార్య విజయ, కుమార్తె ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెంకటాచలం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. రవికుమార్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్
కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు - 523105

ఆర్.ఓ.సి.నెం. 976/2022/E1, 272, 490, 451, 492, 676, 450, 676, 711/2023/E1, తేది: 01.07.2023

మొత్తము పనుల సంఖ్య	: Special Grant (Development Works) మొదటి పిలుపు -01 వర్కు, మూడవ పిలుపు-01 వర్కు ఐదవ పిలుపు-07 వర్కులు,
	: General Funds - మొదటి పిలుపు-03 వర్కులు, రెండవ పిలుపు-04 వర్కులు, నాల్గవ పిలుపు-01 వర్కు
మొత్తము పనుల అంచనా విలువ	: 307.54 లక్షలు Special Grant
	: 108.50 లక్షలు General Funds
'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసుల్లో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు ప్రారంభ తేది	: 03.07.2023 ఉదయం 11.30 గంటలు నుండి
'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసుల్లో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు చివరి తేది	: 10.07.2023 మరియు 18.07.2023 సాయంత్రం 04.00 గంటలు వరకు
టెండర్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	: 10.07.2023 మరియు 18.07.2023 సాయంత్రం 04.30 గంటలు వరకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.tender.apeprocurement.gov.in
మునిసిపల్ కమీషనరు, కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు - 523105
(SPSR నెల్లూరు జిల్లా)
ఫోన్ నెం: 9849906607, 08598-222009
కమీషనరు, కందుకూరు పురపాలక సంఘము


15లోగా ఈ-కేవైసీ నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న డీడీ గంగాద్రి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఎవరైనా ఇంత వరకు ఈ-కేవైసీ చేయించుకోకపోతే ఈ నెల 15లోగా చేసుకోవాలని జిల్లా ఖజానా కార్యాలయ డీడీ ద్వాస్తమి గంగాద్రి సూచించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు 30,083 మందికి గానూ 30,013 మంది, సచివాలయ వలంటీర్లు 13,006 మందికి గానూ 12,994 మంది, పెన్షనర్లు 21,558 మందికి గానూ 18,520 మంది ఈ-కేవైసీ చేయించుకున్నారని వివరించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు 4,786 మందికి గానూ 4,641 మంది, కాంట్రాక్ట్ ఉద్యోగులు 1070 మందికి గానూ 1059 మంది ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మిగిలిన వారు త్వరగా ఈ-కేవైసీ చేసుకోవాలని కోరారు. జిల్లాలో 11 ఖజానా కార్యాలయాలు ఉండగా, కావలి, ఆత్మకూరులో రూ.1.08 కోట్లతో నూతన భవనాలు పూర్తి చేసుకుని సేవలు అందిస్తున్నాయని తెలిపారు. వింజమూరు, ఉదయగిరిలో నూతన భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యాలయానికి సంబంధించి జెడ్పీ కార్యాలయ ఆవరణలో రూ.14 కోట్లతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ భవన సముదాయం పనులు 90 శాతం పూర్తయ్యాయని వివరించారు. ఆయన వెంట ఏటీఓ లోకేష్ ఉన్నారు.

నిమ్మధరలు
పొదలకూరు (కిలో)
పెద్దవి: రూ. 25
సన్నవి: రూ.15
పండ్లు: రూ. 5



కెనరా బ్యాంక్ Canara Bank | నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ (13460), డి.నెం.15/276, బృందావనం, నెల్లూరు-524001, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: M/s అనీల్ ఆక్వాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు: శ్రీ కసుమం అనీల్ కుమార్ రెడ్డి మరియు శ్రీమతి కసుమం నాగప్రసన్న వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ.1,45,63,971.83 (అక్షరాల ఒక కోటి నలభై ఐదు లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు ఎనభై మూడు పైసలు) సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా తేది.25-04-2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని తేది 27, జూన్ 2023న స్వాధీనపరచుకున్నారని తెలియచేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి రూ.1,45,63,971.83/- (అక్షరాల ఒక కోటి నలభై ఐదు లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు ఎనభై మూడు పైసలు) మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.01: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రేషన్, ఇందుకూరుపేట మండలం, కొరుటూరు గ్రామ పంచాయితీ, కొరుటూరు గ్రామము, సర్వే నెం. 543, మొత్తం ఎ. 27-10 సెంట్లులో ఎ. 2-84 సెంట్లు లేదా 1.15 హెక్టార్లులో పశ్చిమంవైపునున్న ఎ. 1-89.33 సెంట్లు లేదా 0.766 హెక్టార్ల మెట్ట భూమి మరియు అందులోనున్న బిల్డింగ్. హద్దులు: తూర్పు: 1. [illegible] ప్రసాదరాజు మరియు 2. చెట్టేటి నారాయణ రెడ్డి యొక్క భూమి, దక్షిణం: [illegible] విజయమ్మ యొక్క భూమి, పడమర: [illegible] యొక్క భూమి, ఉత్తరం: ఐటమ్ నెం. 2 ఈ షెడ్యూల్‌లోని వివరించిన ఉమ్మడి దారి. పైన వివరించిన హద్దులలో ఎ. 1-89.33 సెంట్లు లేదా 0.766 హెక్టార్ల భూమి అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

ఐటమ్ నెం.02: సర్వే నెం. 543 నందు ఎ. 27-10 సెంట్లులోనున్న ఎ. 0.32 సెంట్లు లేదా 0.129 హెక్టార్లు లేదా 193.9 అంకణములు లేదా 1294.99 చ.మీ లేదా 1548.8 చ.గ. హద్దులు: తూర్పు: బే ఆఫ్ బెంగాల్, దక్షిణం: సర్వే నెం. 543 భూమి భాగం మరియు [illegible] యొక్క భూమి, పడమర: సీలింగ్ భూమి, ఉత్తరం: [illegible] యొక్క భూమి. పైన తెలిపిన హద్దులలో ఎ. 0.32 సెంట్లు లేదా 0.129 హెక్టార్లు లేదా 193.9 అంకణములు లేదా 1294.99 చ.మీ లేదా 1548.8 చ.గ.ల ఉమ్మడి దారిలో అవిభాజ్యపు వాటా ఎ. 0-10.666 సెంట్లు లేదా 0.0431 హెక్టార్లు లేదా 64.529 అంకణములు లేదా 431.636 చ.మీ లేదా 516.232 చ.గ. స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

తేది: 27/06/2023, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Plots for Sale
నెల్లూరులో మీకు అనుకూలమైన పెట్టుబడితో నెల్లూరుకు అతి సమీపములో నరుకూరు కు దగ్గరలో అంకణం రూ.45,000 నుంచి 75,000 వరకు లభించును.
మీ పెట్టుబడికి 5 సం॥ లలో రెట్టింపు ధరకు అమ్మబడును.
91214 52347, 62814 11178

AUTO MOBILES

■కాలేజీలకు, స్కూల్స్‌కు 25 సీటింగ్ బస్సు బాడుగకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94403 88108, 88862 07571 [NA-11476]

EDUCATION

■VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counseling, Job Opportunities, Etc. Ph: 93475 62708 [V- 794570]

■10th/Inter,BA,B.Com,B.Sc,BBA,BCA, BLIS,MA,M.Com,MSC,MCA,MBA,MLIS Dip, B.Tech,M.Tech,M.Phil, Ph.D., BNYS, BPT పూర్తి చేసుకోవచ్చు. ✆ 9030030125. [T-1670]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4398]

HOME TUTIONS

■I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్దే/ మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IT & NEET అకాడమి. సంప్ర॥ 9963518004 [G-7167]

REAL ESTATE

■నెల్లూరు వెంకటాచలం హైవేకి నుడ అప్రూవల్ వెంచర్ నందు 50 శాతం కట్టిన వారికి స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. 36 నెలలు. 22వేలు EMI కలదు. బ్యాంక్ లోన్ కలదు. 89198 65981. [NA-10831]

■గుంటూరు, గోరంట్ల, అమరావతిరోడ్డు కార్పొరేషన్ పరిధిలో విల్లాస్‌కి దగ్గర ఇన్వెస్ట్‌మెంట్ / కన్‌స్ట్రక్షన్‌కు అనువైన 200 చ॥గ॥ల ప్లాట్లు కలవు. రేటు గ॥ 13 వేలు- 16 వేలు. 9502168948 [G-787694]

■హైదరాబాద్, రంగారెడ్డి, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 9533363535, 6304058884 [H-189252]

FLAT FOR SALE

■Newly Constructed 2BHK Flats Sale Iskon City, Nellore Loan facility. Ready to move Owner. Ph: 8142961601. [WB-13227]

■RTC దగ్గర, అరవిందనగర్, లోస్ప్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్ 1650 చ॥అ॥ల 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర: 82979 79596, 90250 85283. [NA-22291]

■పాత వేదాయపాళెంలో సెమి ఇండిపెండెంట్ అపార్ట్‌మెంట్ 14 అం॥కట్టుబడి, 1000sft, 2BHK ఫ్లాట్ అమ్మకం. మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్, తూర్పు వాకిలి, లోను వసతి కలదు. 94444 43590. [NA-22220]

■నెల్లూరు పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లో సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructons వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ Ready for Occupation 3BHK, 2 BHK Flats Sales కు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94402 76429, 72076 10944. [NA-22224]

■నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/ 1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-22257]

■మాగుంట లేఔట్ మెయిన్ రోడ్డుకు ఆనుకొని కెనరా బ్యాంకు సమీపమున దీక్షిత టవర్స్ 3వ ఫ్లోర్‌లో వాస్తు, గాలి, వెలుతురు కలిగి అన్ని అవసరములు అందుబాటులో గల 1270 చ॥అ॥ పశ్చిమ వాకిలి గల 2 బెడ్‌రూమ్‌ల తూర్పు ఇల్లు, 96 చ॥అ॥ కార్ పార్కింగ్, 6.46 అం॥ UDSతో 52 లక్షల రూపాయలకు అమ్మబడును. ఆసక్తి గల వారు 99491 61555 సంప్రదించగలరు. [NA-5734]

HOUSE FOR SALE

■నెల్లూరు ఫత్తేఖాన్‌పేట పెండెం వారి వీధిలో W-23-1-69 క్రింది 3రూములు, పైన 2 రూములు గల 7 1/2 అం॥ల మిద్దె ఇల్లు అమ్మబడును. సంప్ర : 95154 76145. [NA-22219]

■కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆటో స్టాండ్ సమీపంలో 19.44అం॥ స్థలంలో 18 1/3 అం॥కట్టుబడి గల డబుల్ బెడ్‌రూం ఇల్లు అమ్మబడును. రేటు: 56 లక్షలు. 91771 00002. [NA-5184]

■హరనాథపురంలోని సిల్వర్‌హోక్స్ స్కూలు దగ్గర గృహప్రవేశంకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 99890 60890, 76608 34505. [NA-22258]

■నెల్లూరు - మైపాడురోడ్డు మెయిన్ రోడ్డుకి 22 అం॥ స్థలం, 18 అం॥ కట్టుబడి ఇల్లు కట్టించి ఇవ్వబడును. రేటు : 39.9 లక్షలు. నివాసయోగ్యం ప్రశాంత వాతావరణం. సెల్ : 63004 37419 [NA-22281]

■కొత్త ఇల్లు అమ్మకం: 35 అం॥ స్థలంలో 14.5 అం॥ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు 7.5 అం॥ కార్ పార్కింగ్ రెండు షాపులు మొత్తంగా అమ్మబడును. ఓంనగర్, ముత్తుకూరు. 8008361704. [NA-5700]

■నెల్లూరు తెలుగుగంగ ఆఫీస్ రెవెన్యూ కాలనీ నందు 13 అంకణముల స్థలంలో 26 అంకణముల నూతన కట్టుబడి గల 2BHK, 2 అంతస్థుల బిల్డింగ్ (పడమర ఫేసింగ్ 40 అడుగుల రోడ్డు) ఫుల్ ఉడ్ వర్క్, సీలింగ్ వర్క్ అన్ని సదుపాయాలతో అమ్మకానికి కలదు. సెల్: 99494 02857. [NA-5731]

LAND FOR SALE

■5 Acres. 2 Side B-T. Road Opp. Irla padu, Grama Sachivalayam, Marripadu Mandal, Nellore (Dt). Clear Title, 100% Vasthu, Full Water Somasila high level Canal near 2 km to land very usefull for venture Function Hall, School, Godown, Garden. Contact Genuine Parties only Call: 99082 00874, 94913 40109. [N-1189561]

■14 ఎకరాల కొబ్బరి తోట, ఇందుకూరుపేట మండలం, లేబూరు నందు అమ్మబడును. సెల్: 79935 00591, 88855 88100. [NA-5735]

■పొదలకూరు RTC బస్టాండు నుండి 5km పార్లపల్లి Village మెయిన్ రోడ్డునకు 5 1/2 ఎకరముల Commercial పొలము With fencing అమ్మబడును. సెల్: 93989 13238. [NA-5715]

■ఆమంచర్లకు 5km దూరంలో మామిడి, మహాగని మొక్కలతో 2 బోర్లు, 3 షెడ్లు, 3 ప్రక్కల ఫెన్సింగ్, డ్రిప్ సిస్టమ్‌తో పూర్తిగా డెవలప్‌మెంట్ చేసిన ఒరిజినల్ పట్టా 10 ఎకరాల పొలం అమ్మబడును. ఎకరా 17 లక్షలు. 94417 86275. [N-785347]

LEASE / RENT

■For Lease Premises For all types of Banks (Govt, Private, Small Banks), Finance Corporations, Agencies / Companies, Business Available in Nellore First Floor 2000 Sqft with all Facilites, Ready for Occupation, Heart of City. Ph: 83309 44112. [NA-10852]

■డా॥N.శ్రీనివాసులు రెడ్డి, ఇందిర మనార్ అపార్ట్‌మెంట్, 3BHK, III B.C., 2400 Sqft, ఇండేన్ గ్యాస్ లైన్, Opp: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. నో బ్రోకర్స్. సంప్ర: 93910 24035 [L-795118]

PLOT FOR SALE

■వెంకటేశ్వరపురం, పద్మావతి గ్రీన్‌సిటీ, శ్రీహరి నగర్, నార్త్‌రాజుపాళెం, నరుకూరు, పాట్టిపాళెం, ధనలక్ష్మీపురం, కాకుపల్లిలో DTCP, NUDA ప్లాట్లు కలవు. సెల్: 96666 16670. [NA-10841]

■హరనాథపురం దగ్గర అగ్రికల్చర్ ఆఫీసు ప్రక్కన శ్రీ లక్ష్మీ సాయి అవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 30 అం॥, 25 అం॥, 15 అం॥ ప్లాట్లు అమ్మబడును. 63028 44319, 98497 99042. [NA-22221]

■నెల్లూరుకుఅతిసమీపంలోఇప్పుడుఇల్లు కట్టుకునే విధంగాఅన్నివసతులుగల టీపీగూడూరు మెయిన్ రోడ్‌కు అధునాతన హంగులతో ఏర్పడిన 40.60 రోడ్స్ నుడా అప్రూవ్ లేఅవుట్. 99638 66099. [NA-22294]

■టీపీ గూడూరు సాగరమాల రోడ్డుకి అతి చేరువలో అతి తక్కువ ధరలో నుడా అప్రూవ్ లేఔట్‌లో ప్లాట్లు కలవు. ప్లాట్లు కొన్న వారికి 5 గ్రా. బంగారం ఉచితం. సెల్: 99638 33033 [NA-22295]

■ధర్మవీర్ Opp. GRR. NH తల్పగిరి, పుష్పగిరి శ్రీ సాయి బృందావనం, నారాయణరెడ్డిపేట నందు ప్లాట్స్ కలవు. వివరాలకు సంప్రదించండి. డైరెక్ట్ ఓనర్ : 98854 89488. [N-1189564]

■నెల్లూరు టౌన్‌కి అతి దగ్గరగా తక్కువ ధరకే నుడా అప్రూవల్ కలిగిన ఓపెన్ ప్లాట్స్ కలవు. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం.76619 63007, 91214 59131. [NA-22297]

■నెల్లూరు సింహపురి హాస్పిటల్ ప్రక్కన 155 అంకణముల తూర్పు, పడమర రోడ్డు గల 4 ప్లాట్లు 2 ప్లాట్లుగా లేక పూర్తిగా కానీ అమ్మబడును. సెల్: 99083 11099. [NA-5740]

■నెల్లూరు, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, సాయిబాబా గుడి దగ్గర, 100 అంకణముల ప్లాటు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99664 45232, 63006 25747. [NA-10345]

■నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో యలమవారి దిన్నె గ్రామం, వాటర్‌ప్లాంట్ దగ్గర సింహపురి హాస్పిటల్ వెనుక 160 అం॥ స్థలం(కాంపౌండ్ గోడ, బోరు, ఇల్లు) అమ్మకం. 94402 79771. [NA-10853]

■బుజబుజనెల్లూరు,చెముడుగుంట,కాకుటూరు, మహావీర్, కృష్ణవేణి, కామాక్షి మొదలగు అన్ని లేఅవుట్‌ల నందు ప్లాట్లు స్పాట్ క్యాష్ పద్ధతిలో ప్లాట్లు కొనబడును. సెల్: 88866 71444. [NA-5702]

PASSPORT LOST
I, SHAIK MUSTHARI BEGUM W/o: SHAIK GOUSE BASHA (Late) residing of D.no:37-1-4/18, Annavarappadu, 3rd Line, Ongole Town, Prakasam dist, AP. I have lost my passport bearing no: L4725643, while I was travelling by auto to my brother house at Pardasaradhi Layout, Nellore Rural, Nellore Town on 24-06-2023. If anyone found please inform at the above address.

■102 అంకణముల ఖాళీ స్థలం నెల్లూరుటౌన్ లోని రామ్మూర్తి నగర్ నందు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 79935 00591, 88855 88100. [NA-5736]

■నెల్లూరు బాలాజీనగర్ పుట్టావీధిలో చిల్డ్రన్స్ పార్కు దగ్గర పడమర ఫేస్ గల 10 1/2 అం॥ల స్థలం అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 81259 58159. [NA-22287]

■ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ సమీపంలో 200 అం॥లు, నార్త్, ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును. 63052 56936, 93469 48665. [NA-22290]

■నేషనల్ హైవేలో మాగుంట ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ (పాత బాలాజీ స్టీల్స్) లో 100 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. డైరెక్ట్ పార్టీలు సంప్ర: 91777 51401. [NA-141]

■హరనాథపురంలోరత్నం, నారాయణకాలేజీ లకు దగ్గరలో శ్రీ బాలాజీ అవెన్యూ నందు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ సౌకర్యంతో ఇండ్ల మధ్య ప్లాట్లు కలవు. 91777 08555, 89497 01555. [NA-22272]

■నెల్లూరు నుండి 9km దూరంలో జగదేవిపేట నందు మెయిన్‌రోడ్డుకి 36 అం॥ స్థలం 6 అం॥ ఫాంహౌస్ with స్విమ్మింగ్‌పూల్, ప్లే ఏరియా వసతులతో స్థలం అమ్మబడును. 70362 31356. [NA-22280]

■నెల్లూరు - కొవ్వూరులో ఆర్ & బి గెస్ట్ హౌస్ ఎదురుగా శాంతి నగర్ 5వ రోడ్ లో 80 సెంట్లు స్థలము, అన్ని వసతులు గల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 63028 93957 [P- 1233584]

SHOP FOR SALE

■నెల్లూరు ఆచారి వీధిలో డోర్ నెం: 18/6/34 షాపు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర: 89777 89111, 88851 97250. [N-1189732]

■బుచ్చిరెడ్డిపాళెం బజారు వీధిలోని మెయిన్ రోడ్డులో తూర్పు ఫేస్ గల 19 1/2 అంకణాల కమర్షియల్ షాపు, మరియు 3 ఇండ్లు కలిపి అమ్మబడును. 98664 35396, 96037 90079. [NA-5180]

TO-LET

■Commercial Space in First Floor (2500 Sft) available for rent opposite to KVR Petrol Bunk, Nellore. Further Details Contact : 98853 58597. [NA-5742]

■నెల్లూరు రమేష్‌రెడ్డి నగర్ మెయిన్‌రోడ్డుకు దగ్గర 4 అంతస్థుల బిల్డింగ్ (10300 sft) హాస్పిటల్స్‌కు, అన్ని కమర్షియల్స్‌కు బాడుగకు కలదు. 83095 94994, 0861-2300666. [N-785343]

■నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని GVRR కాలేజ్ దగ్గర 4000 చ॥అ॥ల షెడ్డు మరియు RTO ఆఫీసు దగ్గర 1500 చ॥అ॥ ల షెడ్డు బాడుగకు కలదు. సెల్: 91601 00001. [N-785346]

SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011 [NA-5167]

■పెళ్లి సంబంధాలు, బిజినెస్ గైడెన్స్, డిజిటల్ మార్కెటింగ్, పేపర్/ఆన్‌లైన్ యాడ్స్, వెబ్‌సైట్, గ్రాఫిక్, లోగో డిజైన్, సోషల్ మీడియా ప్రమోషన్, మల్టీ సర్వీసెస్ మార్ట్: WhatsApp 9014842542 [HA-11267]

BUSINESS OFFER

■ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్.9310515624, 8800496710. [DA-37247]

OLD AGE HOME

■RMR వృద్ధుల ఆశ్రమం : వృద్ధాప్యం, పక్షవాతం, మంచాన ఉన్న వారికి ఆరోగ్య సేవలతో పర్సనల్ కేర్ తీసుకొనబడును. వేదాయపాళెం, నెల్లూరు. సంప్ర: 98495 73381, 86391 66581. [NA-150]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1593]

TOURS & TRAVELS

■1.కర్ణాటక,గోవాయాత్ర.9.7.23తేది,10 రోజులు, టికెట్ 16000/-, 2.కేరళ యాత్ర, 9.8.23తేది, 6 రోజులు, టికెట్ 9999/-. (Ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-22223]

WANTED

■Wanted Teachers to Teach Telugu, Hindi, English, Maths, PS, NS, Social up to 9th Class. Contact : 93989 79462 [NA-22266]

■Wanted Lab Technicians, Sheena Diagnostic Center, Dhanalakshmi puram. Further Details Contact : 96766 48814. [NA-5741]

■Wanted Experienced Teachers to Teach Play Class. Salary : 10,000/-. Further Details Contact : 84998 16075. [NA-10850]

■Wanted Teachers English for Primary Physics for 6th to 9th. Contact: Sri Medha English Medium School, Pedda Bazaar, Nellore. Cell : 93980 19296. [NA-22260]

■Wanted Immediately Primary : Telugu, Hindi and English.High School : Telugu, Maths, Physics & Social. further Details Cont:93984 90014, 91777 61633. [NA-5730]

■Wanted Pre Primary Teachers and up to 7th Class Maths & Science Teachers. Contact : Vidya Vikas E.M.H.S, Neelagiri Sangam, NLR-3. Cell : 94929 34271 [N-785349]

■AdityaBirla Health Insurance Company Wanted Agency Manager. Qlf: Any Degree. Age: 32 yrs below (M/F) Min 1 yr Sales Exp. Salary : Min 3 LPA. Cell : 94903 28129. [NA-22274]

■Wanted Female Teachers For LKG&2nd Class. Cont. Sri Chaitanya High School, Brahman Street, Santhapet, NLR. Ph: 9440549459 [HA-26]

■Wanted Teachers to Teach 1st - 5th Hindi, English. Fluency is must. Salary Negotiable & Also Tutors for Time: 5:30 to7:30PM. Contact: NOAH's E.M.School, Podalakur Road, NLR. 91105 02560 [NA-2516]

■Wanted Lady Accountant. Qlf: Any Degree with Knowledge in Tally. con: Dr. Andal's Lakshmi Fertility Centre, Pogathota, Near S2 Cinema Theatre, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-2515]

■Wanted Teachers to Teach Telugu, English, Social For High School & Primary Maths. We provide Accomodation. SRMD BVN, Ravur. Further Details Contact : 96184 52123. [NA-22261]

■Wanted Exp, Qua Regular Physics -1 post (30k pm), IIT Chemistry -1 post (32k pm) with free food & accom. Contact: 9490551116 9319979999 St.Antonys high school, Porumamilla, YSR Kadapa (district). [C-1161050]

■Surya Agencies Opportunities Required for Degree and MBA marketing for Sales Executives and ITI, Polytecnic, B.Tech (Electrical & Electronics) for Service Engineers. Attractive Salary & Allowances. Contact : 98492 19180. [NA-160]

■Wanted Male Marketing Vice Principal, Salary upto: 20000/-. Qualification: Any Degree, Age: 25 to 45, Candidates are having Marketing Experience will be Preferable. Job Location: Nellore. Master Minds Junior College. Contact: 92487 33309 [G-4400]

■Paparao High School, K.Uppalapadu, Prakasam Dt. Wanted Experienced Teachers for High School English, Primary School, Data Entry Op., Office Staff & Clerks. Salary Negotiable. Free Food & Accommodation Call: 7019326579 / 8008622210 - Principal. [HA-3196]

■ఐ వరల్డ్ (సెల్‌ఫోన్ షాపు) సేల్స్ గర్ల్స్ : 9000 + 6000. పార్ట్ టైం: 6000+3000. రిపేర్ బాయ్స్: 9000+10000. సిమ్ కార్డ్ సేల్స్: 4500 + 9000. వాట్సాప్ : 93466 77777, సెల్: 93909 99991. [N-1189489]

■ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం 14-20K, వసతి + భోజనం, VJA ✆ 91608 35559, 78158 35561 [B-183]

■తెలుగు, ఇంగ్లీషు Fast గా టైపు చేయగల DTP కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 94924 65627. [NA-5183]

■పార్థసారథి నగర్ మెయిన్ రోడ్‌లో గల శ్రీరామ్ స్వీట్స్ & బేకరీ నందు పని చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్ ఇన్‌చార్జ్ (M) (బైక్ ఉండవలెను) 97047 94894, 99663 70289. [N-785264]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు (ఫీల్డ్ వర్క్) చేయుటకు కావలెను. పొగతోట, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి: 91212 82909. [N-1189430]

■నెల్లూరులోని ప్రముఖ డెంటల్ క్లినిక్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్, మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 86888 03331, 86888 02229. [N-1189730]

■నెల్లూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏజెంట్ గా కావలెను. SO, ASO, SG. Min 10K. ATM S/G కావలెను. ఆకర్షణీయమైన జీతం. 99089 54793, 95025 53089, 73373 18239. [N-785265]

■ప్రముఖ కంపెనీలో నెల్లూరు నందు పని చేయుటకు Tally, TDS, GST Filling లో అనుభవం కలిగిన Accountant కావలెను. వివరాలకు సంప్రదించండి: 95025 28555. [NA-5739]

■నెల్లూరు టౌన్‌లో విద్యా సంస్థ నందు పని చేయుటకు ప్రైమరీ & హైస్కూల్ (Biology, English, Social) స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98855 77455, 73308 28555. [NA-11474]

■నెల్లూరులో మా స్కూల్ హాస్టల్‌కు సూపర్ వైజర్లు, వార్డెన్లు, (F) అటెండర్లు (స్కూటీ నడప గల వారు), వాచ్‌మెన్ కావలెను. భోజనం, ఇంటి వసతి కలదు. 94403 88108, 88862 07571. [NA-11475]

■జ్యువెలరీ రంగంలో అనుభవం గల సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. వయస్సు: 18–25, జీతం: 18k–25k. జీవన్ సిల్వర్ ప్యాలెస్, నెల్లూరు. సెల్: 94907 26351. [NA-11477]

■మా కంపెనీ ప్రొడక్ట్స్ షాప్ to షాప్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/ పు కావలెను. మంచి జీతం, TA, DA కలదు. వివరాలకు సంప్ర : 76590 40542, 77020 59133. [NA-10854]

■మా ఆఫీసు నందు పని చేయుటకు లేడీ Tele Callers, రిక్రూట్‌మెంట్ మేనేజర్ అర్జెంటుగా కావలెను. Qlf: Degree to PG, Timings 9 to 5 PM. NLR. 99089 22459. [NA-10346]

■డ్రైవర్ : నెల్లూరు సిటీలోని ఆటో మొబైల్స్ హోల్‌సేల్ షాపుకు Dost వాహనానికి లైసెన్స్ గల డ్రైవర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99851 57449, 94405 89300. [NA-2511]

■నెల్లూరు నందు పని చేయుటకు ASO, SO, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. రూం ఫ్రీ. వివరాలకు సంప్రదించండి. సెల్: 80083 59490, 87904 09528. [NA-5733]

■నెల్లూరు, మాగుంట లేఅవుట్‌లోని క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ & శానిటరి వేర్ గోడౌన్‌లో పని చేయుటకు10th/ఇంటర్ అర్హతతో డెలివరీ బాయ్స్ కావలెను. సెల్: 63012 81399, 94912 71139. [NA-22279]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోల్ బంకులో నైట్ డ్యూటీకి యువకులు & 24 గంటల డ్యూటీకి యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి : 95501 89885. [NA-5732]

■ముత్తుకూరు, సర్వేపల్లి పరిసర ప్రాంతములో పని చేయుటకు అనుభవం ఉన్న సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్లు కావలెను. 12 గంటల డ్యూటీ. 10th to ఇంటర్. 82976 75977. [NA-22276]

■నెల్లూరు-శ్రీరస్తు మ్యాట్రిమోనిలో పనిచేయుటకు అనుభవం కల్గిన మహిళలు కావలెను. Q: Any డిగ్రీ, జీ: 12,000 - 15,000 వరకు, ✆ 8008666796, 9160507180. [T-4400]

■గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221332]

■కష్టపడక్కర్లేదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. ఫోన్ : 8919613984. [HA-366]

■బ్యాంక్‌లలో (ఆఫీస్ వర్క్స్) పర్మినెంట్‌గా Q: 10th- డిగ్రీ జీ॥ 26,000/- కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్స్ @Ph: 8332809093 [H-189352]

■హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899 [HA-337]

■నెలూరు టౌన్‌లో ఇంట్లోనే ఉంటూ ఇంటి పనులు చేయుటకు "ఆడ పనిమనిషి" కావలెను, వసతి ఇవ్వబడును. సంప్ర. ఫోన్ : 7075332799 [H-780880]

■VIRTUSA Life Spaces: ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు ఆఫీస్ బాయ్స్ కావలెను. విద్యార్హత : 10th or ఇంటర్. ఆసక్తి కల వారు ఆదివారం ఉ.11 నుంచి సా. 5 గం॥ లోగా ఆఫీస్ నందు జరుగు ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. 4th ఫ్లోర్, రామ్మూర్తి నగర్ రెండో వీధి, SBI ప్రక్కన, నెల్లూరు. సెల్: 93902 33282. [NA-161]

■సెక్యూరిటీ ఆఫీసర్ కావలెను. కావలి ఏరియాలో పని చేయుటకు జీతం: 20,000/-. డ్యూటీ 12 గం॥, Qlf: డిగ్రీ, Age: 40 to 45 Years సెక్యూరిటీ అనుభవం కలిగి ఉండాలి. ఫ్రీ రూం కలదు. మరియు ముత్తుకూరు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 15,500/-. 12 గం॥ డ్యూటీ. Qlf: 10th పాస్/ ఫెయిల్, ఫ్రీ రూం, మెస్ సౌకర్యం కలదు. సెల్: 99594 44086. [NA-22282]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.